తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం
సూర్యాపేట
యాద్రాద్రి భువనగిరి
గురువారం
09 ఏప్రిల్ 2026
పేజీలు : 8





# మంత్రివర్యులుగా బాలు నాయక్

○మంత్రి పదవి రేసులో దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ ○గిరిజన కోటాలో బాలు నాయక్ కు మంత్రి పదవి ఇవ్వాలని పెరుగుతున్న తీవ్ర ఒత్తిడి
○ ఎమ్మెల్యే బాలు నాయక్ సిఎం రేవంత్ రెడ్డి శిష్యుడిగా అండదండలు

**కొండమల్లేపల్లి, ఏప్రిల్ 8 (జనంసాక్షి):**
మే నెలలో తెలంగాణ క్యాబినెట్ విస్తరణకు ముహూర్తం ఫిక్స్ చేయడంతో ఆశావహులు మంత్రి పదవి కోసం తీవ్రంగా పోటీ పడుతున్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రి పదవి రేసులో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పేరు బలంగా వినిపిస్తున్నారు. ఎస్టీ కోటాలో ఆయనకు మంత్రి పదవి దక్కే అవకాశం ఉందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. సీనియారిటీ, పార్టీకి విధేయత కారణంగా బాలు నాయక్ పేరును అధిష్టానం పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. గిరిజన సామాజిక వర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న బాలు నాయక్‌కు కేబినెట్‌లో అవకాశం ఇవ్వాలని గిరిజన జేఏసీ కూడా బలంగా డిమాండ్ చేస్తోంది. మంత్రి పదవి కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయని, అవకాశం వస్తే బాధ్యతలు స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నానని దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ స్వయంగా పేర్కొన్నారు. మొన్న జరిగిన స్థానిక, మున్సిపల్ ఎన్నికలలో ఎమ్మెల్యే బాలు నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ అభ్యర్థులు అఖండ విజయం సాధించి క్లీన్ స్వీప్ చేశారు. ఎన్నికలు ఏదైనా బాలు నాయక్ ఉంటే విజయం ఖాయమని ప్రతిపక్ష పార్టీలు సైతం నమ్ముతున్నాయి. అంటే బాలు నాయక్ ప్రభావం అంతగా ఉంటుంది.

అభివృద్ధికి సంక్షేమానికి సమ ప్రాధాన్యం ఇస్తామని పెండింగ్ ప్రాజెక్టులు తొందరగా పూర్తి చేసి యువకులకు విద్యా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించి ఆరు గ్యారెంటీలతోపాటు అర్హులందరికీ కాంగ్రెస్ పథకాలు అమలు చేసి ప్రజలందరి సమస్యలు పరిష్కరిస్తానని ఎన్నికల బరిలో దిగి దేవరకొండ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా నేనావత్ బాలు నాయక్ అఖండ మెజారిటీతో ఎన్నికయ్యారు. జడ్పీటీసీగా ప్రారంభమైన తన రాజకీయ జీవితం ఎమ్మెల్యేగా, జడ్పీ చైర్మన్‌గా ప్రస్తుతం మరోసారి ఎమ్మెల్యేగా గెలుపొందారు. గిరిజన కోటాలో బాలు నాయక్ మంత్రి పదవి వచ్చే అవకాశం ఉందని జోరుగా చర్చ సాగుతోంది. సీఎల్పీ సమావేశంలో ఇప్పటికే ఒకరిద్దరి పేర్లు కూడా మంత్రి పదవులకు ప్రపోజల్ చేసి అధిష్టానానికి పంపినట్టు అంతర్గత సమాచారం. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయడంలో గిరిజన లంబాడీలు కీలక పాత్ర పోషించారని ఈ మాటలను స్వయంగా ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక సభలలో కూడా చెప్పడం జరిగిందని కావున కాంగ్రెస్ అధిష్టానం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి త్వరలో రాష్ట్ర ప్రభుత్వం విస్తరించే క్యాబినెట్ లో బంజారా వర్గానికి చెందిన ఎమ్మెల్యే బాలు నాయక్ కు మంత్రివర్గంలో ఖచ్చితంగా చోటు కల్పించాలని ఒత్తిళ్ళు పెరుగుతున్నాయి. ఈ సారి కేవలం గెలిచిన ఎమ్మెల్యే బలాలు బలహీనతల ప్రాతిపదికనతో పాటు మిగతా 2లో



## ఎండాకాలంలో ఆరోగ్య విషయంలో
# తీసుకోవాల్సిన జాగ్రత్తలు

**చింతలపాలెం(జనంసాక్షి)**
ఎండాకాలంలో వడదెబ్బ,డీహైడ్రేషన్ నుండి రక్షణ పొందడానికి రోజుకు 3-4 లీటర్ల నీరు,మజ్జిగ, కొబ్బరి నీళ్లు తాగాలి.మధ్యాహ్నం 12 నుండి 4 గంటల వరకు ఎండలో మిగతా 6లో








# హాస్టల్ సదుపాయాలపై సమగ్ర తనిఖీ

**అన్నపురెడ్డిపల్లి ఏప్రిల్ 8 (జనంసాక్షి):**
అన్నపురెడ్డిపల్లి మండల పరిధిలోని అన్నపురెడ్డిపల్లి గ్రామపంచాయతీలో ఉన్న సోషల్ వెల్ఫేర్ బాయ్స్ పాఠశాల, కళాశాల హాస్టల్‌ను ఎంపీడీవో మహాలక్ష్మి పరిశీలించారు. హాస్టల్‌లోని స్టోర్ రూమ్, డైనింగ్ హాలు, కిచెన్ షెడ్‌ను తనిఖీ చేసి, స్టాక్ రిజిస్టర్లను వెరిఫికేషన్ చేశారు.హాస్టల్ పరిసరాల పరిశుభ్రతను కూడా పరిశీలించి, విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించే దిశగా తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. హాస్టల్‌లో ఆహార నాణ్యత, సరఫరా విధానంపై ప్రత్యేకంగా విచారణ చేసి, విద్యార్థులకు సమయానికి పోషకాహారం అందించాలని సూచించారు. విద్యార్థుల హాజరు, వసతి సదుపాయాలు, పడక గదుల నిర్వహణపై వివరాలు తెలుసుకున్నారు. తాగునీటి సౌకర్యం, పారిశుధ్య పరిస్థితులపై కూడా దృష్టి సారించారు. హాస్టల్ పరిధిలో చెత్త పేరుకుపోకుండా తరచుగా శుభ్రపరిచే చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు చదువుకు అనుకూలమైన వాతావరణం లో ఉండేలా అధికారులు చర్యలు చేపట్టాలని తెలిపారు. అవసరమైన మరమ్మతులు వెంటనే చేపట్టి సదుపాయాలు మెరుగుపరచాలని ఆదేశించారు. సిబ్బంది తమ బాధ్యతలను సమర్థంగా నిర్వహించి, విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మహాలక్ష్మితో పాటు ప్రిన్సిపాల్ బాలరాజు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# మంత్రివర్యులుగా బాలు నాయక్..!!




సామాజికపరంగా కాంగ్రెస్ హైకమాండ్ అండదండలు ఉన్న నేతలకే మంత్రి పదవుల అవకాశం కల్పిస్తున్నారా అయితే ఈ సారి ఖచ్చితంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మంత్రిగా అయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయని గిరిజన ప్రజలు ఎంతో ఆశాభావంగా ఎదురుచూస్తున్నారు. దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మంత్రివర్గ విస్తరణలో చోటు కల్పిస్తే ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న దేవరకొండ నియోజకవర్గ ప్రజల ఆకాంక్ష నెరవేరుతుంది. అన్ని పార్టీలు అధికారంలోకి వస్తే ప్రతిసారి దేవరకొండ ప్రాంతానికి మంత్రి పదవి ఇస్తామని హామీలు కురిపించారు. నేనావత్ బాలు నాయక్ విద్యార్థి దశ నుండే కాంగ్రెస్ పార్టీపై అభిమానం పెంచుకొని కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘం అయిన ఎన్ఎస్ యుఐలో చురుకుగా పని చేశారు. తన రాజకీయ ప్రస్థానం ఎంపిటిసిగా ప్రారంభించి పోటీ చేసిన మొదటిసారి ఎంపిటిసి ఎన్నికల్లో ఓడిపోయారు. ఓడిపోయిన బాధ పడకుండా మొక్కవోని దీక్షతో కాంగ్రెస్ జెండా పట్టుకొని అంచలంచెలుగా ఎదుగుతూ జడ్పిటిసిగా మార్కెట్ కమిటీ చైర్మన్ గా, జడ్పీ చైర్మన్ గా, రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి ప్రజాక్షేత్రంలో ప్రజలకు తమ విలువైన సేవలు ప్రజలకు అందిస్తున్నారు.



దేవరకొండ నియోజకవర్గంలో ఎమ్మెల్యే బాలు నాయక్ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా వెన్నంటే ఉంటూ కార్యకర్తలకు మనో ధైర్యాన్ని కల్పిస్తూ కార్యకర్తలు పిలిస్తే పలికే బలమైన నేతగా బాలు నాయక్ ఎదిగారు. అభివృద్ధిలో రాజీ లేకుండా దేవరకొండ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తూ ప్రజల అభిమానాన్ని సంపాదించుకున్నారు. బాలు నాయక్ మాటిస్తే తప్పని నాయకుడిగా ప్రజలందరూ ఆరాధిస్తారు. పార్టీలకు అతీతంగా ఎమ్మెల్యే బాలు నాయక్ సమర్థవంతుడు, అభివృద్ధి చేసే సత్తాగల నాయకుడని ప్రతిపక్ష పార్టీల నాయకులు సైతం కీర్తిస్తుంటారు. బలమైన రాజకీయ నేతగా ఎదిగిన ఎమ్మెల్యే బాలు నాయక్ కు మంత్రిగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అవకాశం కల్పిస్తే గిరిజన ప్రాంతమైన దేవరకొండలో పెండింగ్ ప్రాజెక్టులైన నక్కల గండి, ఎస్ఎల్బీసీ, పెండ్లిపాకల రిజర్వాయర్ లు పూర్తి అయ్యే అవకాశం ఉంటుందని పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి అయితే సాగు త్రాగునీరుకు ఇబ్బందులు ఉండవని దీంతో నల్లగొండ జిల్లా నీటి సమస్య తీరుతుందని దేవరకొండ నియోజకవర్గం సస్యశ్యామలమవుతుంది. బాలు నాయక్ కు మంత్రివర్గంలో చోటు కల్పిస్తే దేవరకొండ నియోజకవర్గంలో పారిశ్రామికంగా, విద్య, వైద్య, ఆరోగ్య పరంగా, నియోజకవర్గం అభివృద్ధిచెందే అవకాశం ఉంటుంది. పారిశ్రామికంగా పలు కంపెనీలు వస్తే యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఉంటాయి. తద్వారా దేవరకొండ నియోజకవర్గం మోడల్ సిటీగా అభివృద్ధి చెందుతుంది. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం దూర దృష్టితో ఆలోచించి గిరిజన ప్రాంత ప్రజల మనోభావాలను గౌరవించి ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న దేవరకొండ నియోజకవర్గ ప్రజల ఆకాంక్షను నెరవేర్చి అన్ని రంగాలలో సమర్థవంతుడైన సీనియర్ రాజకీయ నాయకుడు ప్రజలందరూ ఆరాధించే ఆత్మీయ నేత ఎమ్మెల్యే బాలు నాయక్ కు మంత్రిగా అవకాశం కల్పించాలని ప్రజలందరూ ముక్తకంఠంతో కోరుకుంటున్నారు. మంత్రివర్గం కూర్పు జరిగిన ప్రతిసారి ఎమ్మెల్యే బాలు నాయక్ పేరును పరిశీలిస్తూనే ఉన్నారు. అయితే మంత్రివర్గ విస్తరణ జరిగే ప్రతిసారి తమ అభిమాన నాయకులు ఎమ్మెల్యే బాలు నాయక్ పేరును కొంతమంది కావాలనే అడ్డుకుంటున్నారని విస్తృత ప్రచారం జరుగుతోంది. కాంగ్రెస్ అధిష్టానం అన్ని వర్గాలకు సమన్యాయం చేసినప్పుడు గిరిజన వర్గానికి చెందిన ఎమ్మెల్యే బాలు నాయక్ ను కూడా మంత్రి పదవితో న్యాయం చేయాలని ఒత్తిళ్లు పెరుగుతున్నాయి. ఎమ్మెల్యే బాలు నాయక్ కు మంత్రి పదవి రాకుంటే భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని కాంగ్రెస్ అధిష్టానం గుర్తించి ఎమ్మెల్యే బాలు నాయక్ కి మంత్రి పదవి ఇచ్చి గిరిజన లంబాడాల ఆత్మ గౌరవాన్ని కాపాడాలన్నారు.

## మహాత్మ జ్యోతిబా పూలే జయంతి ఉత్సవాలకు కమిటీ ఏర్పాటు

### పార్టీలకతీతంగా భారీ స్థాయిలో నిర్వహణకు పిలుపు భువనగిరిలో సమగ్ర సన్నాహాలు

భువనగిరి, ఏప్రిల్ 8 (జనం సాక్షి) మహాత్మ జ్యోతిబా పూలే జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు భువనగిరి పట్టణంలో అఖిలపక్ష, అఖిల కుల సంఘాల ఆధ్వర్యంలో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశారు. ఈ నెల 11న జరగనున్న జయంతి ఉత్సవాల సందర్భంగా చాళుక్య రాఘవేంద్ర హోటల్‌లో జరిగిన సమావేశంలో కమిటీని ప్రకటించారు. జయంతి ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షురాలిగా పట్టణ మున్సిపల్ చైర్‌పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్‌ను నియమించారు. గౌరవ సలహాదారులుగా పొత్నక్ ప్రమోద్ కుమార్, అతికం లక్ష్మి నారాయణ గౌడ్, పెంట నరసింహ, సుర్వి శ్రీనివాస్ గౌడ్, గొట్టిపాముల బాబురావు, మాటూరి అశోక్, కొత్త బాలరాజు, మాటూరి బాలేశ్వర్‌లను ఎంపిక చేశారు. కన్వీనర్‌గా కొత్త నరసింహ స్వామి బాధ్యతలు చేపట్టగా, కో-కన్వీనర్లుగా



దేవరకొండ నర్సింహా చారి, దరిపల్లి ప్రవీణ్ కుమార్, పంచేద్దుల బాల్‌రామ్, పిట్టల బాలరాజు, సబంకర్ వెంకటేష్, బెండ శ్రీకాంత్, సిరికొండ శివకుమార్, యేషాల అశోక్, మాయ కృష్ణ, జిన్న మల్లేష్, కూర శివకుమార్, రత్నపురం పద్మ, సిద్దుల పద్మలను నియమించారు. ఈ సమావేశంలో అన్ని కుల సంఘాలు, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు కలిసి పాల్గొని పూలే జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని సంకల్పించారు. జిల్లా కేంద్రంలో జరగనున్న ఈ కార్యక్రమానికి బీసీ ప్రతినిధులు, కుల సంఘాల నాయకులు, విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వివిధ బీసీ కులాలకు చెందిన నాయకులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## చిన్నారుల నమోదు సంఖ్య పెరగాలి

### మాత శిశు సంక్షేమ శాఖ రాష్ట్ర డైరెక్టర్ శృతి

బీబీనగర్ (జనంసాక్షి): ప్రభుత్వం చిన్నారుల సంరక్షణకు అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నందున అంగన్వాడి కేంద్రాలలో వారి నమోదు సంఖ్య పెరిగే విధంగా అంగన్వాడీ టీచర్లు కృషి చేయాలని మాత శిశు సంక్షేమ శాఖ రాష్ట్ర డైరెక్టర్ శృతి ఓజా సూచించారు. బీబీనగర్ లోని 5,6 అంగన్వాడి కేంద్రాలతో పాటు మండలంలోని రాముని గుండ్ల తండాలో గల అంగన్వాడీ కేంద్రాన్ని ఆమె బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చిన్నారులకు ఏర్పాటు చేసిన పౌష్టిక ఆహార పదార్థాలను, ఇతర ఆహార నిల్వలను వారికి పంపిణీ చేసే ఆహార వస్తువులను మౌలిక వసతులను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వేసవి కాలం కావడంతో కేంద్రాలలో చిన్నారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని మౌలిక వసతులు కల్పించడతోపాటు విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా చూసుకొని ఫ్యాన్లను ఏర్పాటు చేయాలని అన్నారు. మెనూ ప్రకారం పౌష్టికాహారాన్ని చిన్నారులకు అందించాలని కేంద్రాలకు వచ్చే గర్భిణీ





మహిళలకు పౌష్టిక ఆహార పదార్థాలపై అవగాహన కల్పించాలని అన్నారు. కేంద్రాలలో పిల్లల సంరక్షణకు ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న మౌలిక వసతుల పట్ల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి కేంద్రాలలో పిల్లలు నమోదు సంఖ్య పెరిగే విధంగా ప్రతి ఒక్క అంగన్వాడీ టీచర్ కృషి చేయాలని అన్నారు. ఆమె వెంట బి, దబ్బు ,ఓ నరసింహారావు, సిపిడిఓ శైలజ సూపర్వైజర్ కరుణ ఉన్నారు.

## భువనగిరి కోర్టు తరలింపుపై న్యాయవాదుల ఆగ్రహం – విధుల బహిష్కరణ

### హైకోర్టును ఆశ్రయించనున్నట్లు హెచ్చరిక

భువనగిరి, ఏప్రిల్ 8 (జనం సాక్షి) భువనగిరి జిల్లా కోర్టును రామన్నపేటకు తరలించే ప్రతిపాదనపై న్యాయవాదులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఈరోజు విధులను బహిష్కరించారు. కోర్టు తరలింపుతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నిసంగి విద్యాసాగర్ మాట్లాడుతూ, కనీస మౌలిక సదుపాయాలు లేని రామన్న పేటకు కోర్టును తరలించడం సరైన




నిర్ణయం కాదని స్పష్టం చేశారు. ఈ నిర్ణయం వల్ల న్యాయం కోరే సాధారణ ప్రజలు ప్రయాణ సమస్యలు, సౌకర్యాల లోపం వంటి అనేక ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. ఈ అంశం పై హైకోర్టును ఆశ్రయించి, ప్రధాన న్యాయమూర్తిని ప్రత్యక్షంగా కలిసి తమ అభ్యంతరాలను వినిపిస్తామని వెల్లడించారు. కోర్టు తరలింపును ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని, న్యాయవాదుల హక్కుల పరిరక్షణ కోసం పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మేడబోయిన యాదగిరి, శారదా, బార్ అసోసియేషన్ సభ్యులు, సీనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛమైన త్రాగు నీటిని అందించేందుకు కృషి

బీబీనగర్ (జనం సాక్షి): మండలంలోని గూడూరు గ్రామ ప్రజలకు వేసవికాలం దృష్ట్యా స్వచ్ఛమైన మంచినీటిని అందించేందుకు కృషి చేస్తున్నట్లు గ్రామ సర్పంచ్ బింగి అలివేలు మంగ శ్రీనివాస్ అన్నారు. గ్రామంలో వాటర్ ఫిల్టర్ చెడిపోయి శుభ్రమైన నీరు ఫిల్టర్ కావడం లేదని , దీంతో ప్రజల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకొని ఫిల్టర్ మరమ్మత్తులు చేపట్టి నూతన పరికరాలను ఏర్పాటు చేయించి బుధవారం ప్రజలకు త్రాగు నీటి సదుపాయాన్ని కల్పించినట్లు సర్పంచ్ తెలిపారు.



# ములకలపల్లి శివారులో ట్రాక్టర్ బోల్తా : ఇద్దరు కూలీల దుర్మరణం

## బాధిత కుటుంబాలకు బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్న ఆర్థికసాయం

**గుర్రంపోడు: ఏప్రిల్ 08 (జనంసాక్షి)**
గుర్రంపోడు మండల పోచంపల్లి గ్రామం కూలి పనులకు వెళ్తుండగా ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడిన ఘటనలో ఇద్దరు కూలీలు దుర్మరణం చెందారు. ఈ విషాదకర ఘటన గుర్రంపోడు మండల పరిధిలోని ములకలపల్లి శివారులో చోటు చేసుకుంది. పోచంపల్లి గ్రామానికి చెందిన బొంత సైదులు (తండ్రి నరసింహ), ఈదుల సత్య నారాయణ ముదిరాజ్ మృతి చెందారు. ప్రమాదం జరిగిందిలా.. పోచంపల్లి గ్రామం నుండి కాల్వపల్లి గ్రామానికి విద్యుత్ స్తంభాలు, పనిముట్లతో కూడిన ట్రాక్టర్‌లో కూలి పని నిమిత్తం వెళ్తుండగా, ములకలపల్లి శివారులో ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్‌లో ఉన్న బొంత సైదులు, ఈదుల సత్యనారాయణ అక్కడి కక్కడే ప్రాణాలు కోల్పోయారు. మృతులిద్దరూ అదే గ్రామానికి చెందిన వారు కావడంతో పోచంపల్లిలో విషాద ఛాయలు అలముకున్నాయి. పరామర్శించిన బుసిరెడ్డి పాండన్న:విషయం తెలుసుకున్న బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్న బుధవారం పోచంపల్లి గ్రామానికి చేరుకున్నారు. మృతదేహాలను సందర్శించి పూలమాలలతో నివాళు లర్పించారు. మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. అనంతరం అంత్యక్రియల కోసం 'ఆత్మబంధు' పంపిణీ చేయడంతో పాటు, ఇరు కుటుంబాలకు పదివేల రూపాయల చొప్పున తక్షణ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పోచంపల్లి సర్పంచ్ గుండెబోయిన కళావతి సత్యనారాయణ, ఉప సర్పంచ్ మర్రిపెద్ది పిచ్చమ్మ పృథ్వి రాజ్ రెడ్డి, చలకుర్తి సర్పంచ్ సల్లా అంజిరెడ్డి, గుర్రంపోడు ఉప సర్పంచ్ మేకల కోటిరెడ్డి, కొప్పోలు రామాలయ చైర్మన్ ఐతగోని పరమేష్ గౌడ్, మాజీ సర్పంచ్ తిరుమల్ రెడ్డి, మాజీ ఎంపీపీ పూల సత్యనారాయణ, మాజీ ఉప సర్పంచ్ కుంభం ప్రశాంత్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు చింతరెడ్డి రవీందర్ రెడ్డి, బైరి మల్లేష్, మారెడ్డి దయాకర్ రెడ్డి, పులకరం సైదులు, కూర్మాల్ రెడ్డి, బొంగరాల శ్రీను, నరేష్, కునూరి సైదిరెడ్డి, కోడుమూరు వెంకటరెడ్డి, చాణక్య, అలుగుబెల్లి ఆదిరెడ్డి, నాగభూషణం, పూల సైదులు తదితరులు పాల్గొన్నారు.





## చిన్నారులను ఆశీర్వదించిన మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్

**హాలియా ఏప్రిల్ 8 జనంసాక్షి.**
తుమ్మడం, అమ్మ ఫంక్షన్ హాల్‌నిడమానూరు మండలం కేంద్రానికి చెందిన పిల్లి రాజు గారి చిన్నారుల పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ వేడుకలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తాటి సత్యపాల్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రాం అంజయ్య, బొల్లం సైదులు, బొల్లం రవి,మెరుగు రామలింగయ్య,లకుమల మధు బాబు, లింగయ్య, గన్నేపాక లక్ష్మణ్, కోమటి వెంకన్న,మధు,గోపి,వినయ్ కుమార్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు..

## హాలియాలో కో ఆప్షన్ సభ్యుల ఎంపిక కోసం ప్రకటన

**హాలియా, ఏప్రిల్ 8 జనంసాక్షి:**
హాలియా పురపాలక సంఘంలో సహ ఎంపిక సభ్యుల నియామకానికి ప్రకటన విడుదలైంది. మున్సిపల్ పరిపాలనలో ప్రత్యేక పరిజ్ఞానం లేదా అనుభవం కలిగిన ఇద్దరు సభ్యులను (అందులో ఒకరు మహిళ) అలాగే అల్పసంఖ్యాక వర్గాలకు చెందిన ఇద్దరు సభ్యులను (అందులో ఒకరు మహిళ) నియమించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ నియామకాలు తెలంగాణ పురపాలక చట్టంలోని సంబంధిత నిబంధనల ప్రకారం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. సహ ఎంపిక సభ్యులుగా ఎంపికకు అభ్యర్థులు పురపాలక ఓటరు జాబితాలో నమోదై ఉండి, కనీసం 21 సంవత్సరాల వయస్సు కలిగి ఉండాలి. అలాగే గతంలో పురపాలక సంస్థల్లో లేదా గ్రామపంచాయతీల్లో ప్రజాప్రతినిధులుగా ఐదు సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలి. లేదా న్యాయవాదిగా కనీసం మూడు సంవత్సరాలు సేవలు అందించి ఉండాలి. లేదా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లేదా స్థానిక సంస్థల్లో ఉన్నత పదవుల్లో పనిచేసి పదవీ విరమణ చేసినవారై ఉండాలి. అల్పసంఖ్యాక వర్గాలకు చెందిన సభ్యులు ముస్లిం, క్రైస్తవ, సిక్కు, బౌద్ధ, పార్సీ వర్గాలకు చెందినవారై ఉండాలని స్పష్టం చేశారు. అర్హతలు కలిగి ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమ దరఖాస్తులతో పాటు అవసరమైన ధ్రువపత్రాలను జతచేసి ఈ నెల 13వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు హాలియా పురపాలక సంఘ కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. దరఖాస్తుతో పాటు అభ్యర్థి సంతకంతో కూడిన దరఖాస్తు పత్రం, ఆధార్ గుర్తింపు ప్రతులు, ఓటరు గుర్తింపు ప్రతులు, అర్హతలకు సంబంధించిన ధ్రువపత్రాలు, అల్పసంఖ్యాక వర్గానికి చెందినవారైతే సంబంధిత ధ్రువీకరణ పత్రం, మూడు ఫోటోలు సమర్పించాలని పురపాలక కమిషనర్ రవీందర్ రెడ్డి తెలిపారు.



## సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సర్పంచ్

**చింతలపాలెం (జనంసాక్షి)**
చింతలపాలెం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ నిధులతో దాదాపు 20 లక్షల రూపాయలుతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను చింతలపాలెం గ్రామ సర్పంచ్ కందుల రామ కోటిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఈ ఐదు సంవత్సరాల కాలంలో చింతలపాలెం గ్రామాన్ని రాష్ట్రంలోనే అభివృద్ధి విషయంలో మొదటి స్థానంలో ఉంచుతానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ జంగాల పుల్లయ్య, బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు మోర్తాల వెంకట్ రెడ్డి,మాజీ సర్పంచ్ కందుల సుందర మౌలేశ్వర రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మరియు సిపిఎం పార్టీ మండల నాయకులు షేక్ మై బల్లి,ఎర్రం శంభిరెడ్డి, గుజ్జు ల నరసింహారెడ్డి,అమరబోయిన శ్రీనివా సరావు,కాకునూరి గోవిందరెడ్డి, యరబో లు గోవింద్ రెడ్డి,షేక్ పంతులు,జానీ, మాజి నీటి సంఘం చైర్మన్ షేక్ మక్బూల్ పాషా,యరబోలు రామిరెడ్డి, షేక్ రియాజ్,యారబోల్ అంకిరెడ్డి, వెంకట ప్ప రెడ్డి,షేక్ మబ్బులు పాషా,షేక్ సైదా,జనిగ వెంకటేశ్వర్లు,చింతిరాల సైదులు, పేరుపంగు శ్రీను,చింతిరాల శ్రీను,చింతిరాల సంపత్,చిలక అనిల్, షేక్ రసూలు, షేక్ మహమ్మద్ రఫీ,షేక్ షేబీలు,మాజీ వార్డు మెంబర్ ఉప్పలపా టి నరేష్, చింతల చెరువు శీను,బత్తిని సుబ్బయ్య,కీర్తి లాలయ్య,పల్లె వీరారెడ్డి, చింతిరాల కోటేశ్వరరావు,ఎర్రం లక్ష్మారె డ్డి,షేక్ ఉమర్,షేక్ సాలార్,షేక్ ఇస్మాయి ల్,షేక్ అన్వర్,గంజి హనుమంతరావు, తోడేటి ఆదినారాయణ,ఏరాబోలు నరేందర్ రెడ్డి, కందుల వెంకట్‌రెడ్డి, అలుగల మంగయ్య,కేతిరెడ్డి రామకోటిరెడ్డి,గుజ్జుల వెంకటే శ్వర రెడ్డి,షేక్ యాకువల్లిగ్రామ పెద్దలు గుజ్జుల రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, మెరుగైన సౌకర్యాలు

### కొక్కిరేణి జెడ్. పి. హెచ్. ఎస్ ప్రధానోపాధ్యాయుడు పి. శ్రీనివాస్ రెడ్డి




**మునగాల, ఏప్రిల్ 8(జనంసాక్షి):**
ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని కొక్కిరేణి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి. శ్రీనివాస్ రెడ్డి బుధవారం ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థుల తల్లిదండ్రులకు వివరిస్తూ ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించాలని కోరుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అర్హత, అనుభవం కలిగిన ఉపాధ్యాయులతో విద్యాబోధన చేయడం జరుగుతుందని, తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరుతూ ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులకు వివరిస్తూ బడిబాటను నిర్వహించారు. ప్రైవేటు పాఠశాలలో కాకుండా ప్రభుత్వ పాఠశాలల్లోనే తమ పిల్లలను చేర్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అర్హత కలిగిన, అనుభవజు&జలైన ఉపాధ్యాయులు ఉంటారని.. ఉచితంగా పాఠ్యపుస్తకాలతోపాటు రెండు జతల యూనిఫామ్స్, నోట్ బుక్స్ ఇవ్వడం జరుగుతుందని ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. అలాగే ప్రభుత్వ స్కూళ్లలో సన్నబియ్యంతో రుచికరమైన మధ్యాహ్న భోజనాన్ని అందించడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, మెరుగైన సౌకర్యాలు ఉంటాయన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యాకూబ్ అలీ, రంగారెడ్డి, సైదులు, సత్యనారాయణలు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు సెంటర్ ను ప్రారంభించిన తహసిల్దార్ ధ్రువకుమార్



**చిలుకూరు,ఏప్రిల్ 08 (జనంసాక్షి):**
రైతులు దళారుల చేతిలో మోసపోకుండా ఆరబెట్టిన ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు సెంటర్ కు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని తహసిల్దార్ ధ్రువ కుమార్ అన్నారు. బుధవారం చిలుకూరు మండలం పాలే అన్నారం గ్రామ పరిధిలోని సంఘం నందు ధాన్యం కొనుగోలు సెంటర్ ను మండల తహసీల్దార్ ధ్రువకుమార్ ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ ముక్కపాటి నరసింహారావు, పాక్స్ ఇంచార్జి చంద్రకళ, ఏఇవో వసీమ, సంఘ పరిది లో ఉన్న నారాయణపురం గ్రామ సర్పంచ్ మండవ జయమ్మ వెంకటేశ్వర్లు, సీతలతండ గ్రామ సర్పంచ్ బానోత్ కృష్ణ, సీతారామపురం సర్పంచ్ పులగం శైలజ లక్ష్మీనారాయణ, గ్రామ రైతులు కందుకూరి వెంకటయ్య, సంఘ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు



మర్రిగూడ, ఏప్రిల్ 8(జనం సాక్షి)
ప్రతి గ్రామంలో 18 ఏళ్ల లోపు బాలల రక్షణ, విద్య, మరియు హక్కుల పరిరక్షణ కోసం గ్రామ బాలల పరిరక్షణ కమిటీలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది అందులో భాగంగా మర్రిగూడ మండలం దామెర భీమనపల్లి మరియు భీమ్లా తండా గ్రామాలలో బుధవారం బాలల పరిరక్షణ కమిటీలు ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామ సర్పంచ్ చైర్మన్, అంగన్‌వాడీ టీచర్ కన్వీనర్, పాఠశాల ప్రధానో పాధ్యాయులు, గ్రామ పోలీస్ ప్రతినిధులు, మరియు స్వచ్ఛంద సంస్థల సభ్యులు కమిటీలో ఉంటారు. దామెర భీమనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం కల్పించారు. ముఖ్యంగా ఈ కార్యక్రమంలో బాల్యవివాహాల నివారణ, బాలలపై లైంగిక వేధింపుల నివారణ, మత్తు పదార్థాలను మాదక ద్రవ్యాలకు బానిసలైన బాలలకు పునరావాసము, చట్టబద్ధమైన దత్తత మొదలగు విషయాలపై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ యశోద, ఐసీపీస్ రాము, జడ్.పి.హెచ్.ఎస్ ప్రధానో పాధ్యాయులు శ్రీనివాసు, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం లచ్చిరాం,దామెర భీమనపల్లి సర్పంచ్ జిల్లా అలివేలు,కమ్మ గూడెం గ్రామ సర్పంచ్ రామావత్ విజయ, ఉప సర్పంచ్ ఎలగపల్లి లింగయ్య, అంగన్వాడి టీచర్లు లక్ష్మి, దాని, ఆశ వర్కర్లు, విద్యార్థులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# పెద్దబావి (చాకంపల్లి)లో వడ్ల కొనుగోలు కేంద్రం ఏర్పాటు

**రైతులకు తీరిన కష్టాలు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కి ధన్యవాదాలు తెలిపిన సర్పంచ్ ఏర్పుల రజిత శ్రీరాములు**





**మోటకొండూరు, ఏప్రియల్ 8 (జనంసాక్షి):** రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. మోటకొండూరు మండలం మండల పరిధిలోని పెద్దబావి (చాకంపల్లి )గ్రామంలో రైతుల చిరకాల కోరికైన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వ విప్ ,ఆలేరు ఎమ్మెల్యే బిర్ల ఐలయ్య చొరవతో నూతనంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఏర్పుల రజిత శ్రీరాములు ముదిరాజ్ ప్రభుత్వ విప్ బిర్ల ఐలయ్య కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గతంలో వడ్లు అమ్ముకోవడానికి పొరుగు గ్రామాలకు వెళ్లాల్సి వచ్చేదని, ఇప్పుడు సొంత గ్రామంలోనే కేంద్రం ఏర్పాటు కావడం వల్ల రవాణా ఖర్చులు తగ్గుతాయని , దళారుల నుండి గ్రామ రైతులు మోసపోకుండా ఉంటారని సర్పంచ్ పేర్కొన్నారు. పెదబావి (చాకంపల్లి ) చిన్న గ్రామం అయిన రైతుల ఇబ్బందులను గుర్తించి, వెంటనే స్పందించి కొనుగోలు కేంద్రం మంజూరు చేసినందుకు ప్రభుత్వ విప్ కి గ్రామస్తులు మరియు రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.



## అంగన్వాడి సెంటర్ ను తనిఖీ చేసిన సర్పంచ్ - బాదె లింగయ్య

**చిలుకూరు,ఏప్రిల్ 08(జనంసాక్షి):** మండలంలోని పోలేనిగూడెం అంగన్వాడి స్కూల్ ను గ్రామ సర్పంచ్ బాదె లింగయ్య తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని అన్నారు. అనంతరం పిల్లలతో కలిసి మధ్యాహ్నపు భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి దాసు అంజయ్య, టీచర్ లక్ష్మయ్య, అంగన్వాడి టీచర్ బాదె సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

## ధర్మపురంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం: అంకిటి సత్యం

**మాడుగులపల్లి, ఏప్రిల్ 08 (జనంసాక్షి):** నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండలం ధర్మపురం గ్రామంలో నిడమనూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (ఖంఅూ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఘనంగా ప్రారంభించారు. నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకిటి సత్యం ముఖ్య అతిథిగా హాజరై, రిబ్బన్ కట్ చేసి ఈ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు తాము పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్మి నష్టపోకుండా, ప్రభుత్వం కల్పించే మద్దతు ధరను పొందాలని సూచించారు కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల వసతులు కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పీసీసీ రాష్ట్ర ఉపాధ్య క్షులు కొండేటి మల్లయ్య మాట్లాడుతూ, రైతుల సంక్షేమమే ధ్యేయం గా ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రతి గింజను కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొత్త దశరథ, సహకార సంఘం సీఈఓ జానయ్య, సెంటర్ ఇన్‌చార్జి సైదిరెడ్డి, జిపిఓ సతీష్, శివ మారయ్య, మాజీ డైరెక్టర్ భాస్కర్ రెడ్డి, చింత రెడ్డి సైదిరెడ్డి,చింతరెడ్డి యాదగిరి రెడ్డి, మాడుగుల పల్లి, నిడమనూరు మండలాల ప్రభుత్వ అధికారులు స్థానిక నాయకులు రైతులు సంఖ్యలో పాల్గొన్నారు.





## ప్రయివేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల కరపత్రం

**గత సంవత్సర పాఠశాల కార్యక్రమాలతో ముస్తాబు**

**ఆవిష్కరించిన తహసీల్దార్ కరుణశ్రీ, విద్యాధికారి నోముల యాదగిరి**

**గుర్రంపోడు ఏప్రిల్ 08 (జనంసాక్షి)**

నల్గొండ జిల్లా గుర్రంపోడ్ మండలం కొప్పోల్ ప్రాథమిక పాఠశాల కరపత్రాన్ని బుధవారం తహసీల్దార్ కరుణశ్రీ, విద్యాధికారి నోముల యాదగిరి విడుదల చేశారు. ప్రయివేటు పాఠశాలలకు దీటుగా గత సంవత్సరంలో పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమాలతో కరపత్రాన్ని రూపొందించారు. ప్రభుత్వ పాఠశాలలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో కరపత్రాన్ని రూపొందించుటకు సహకరించిన ధాత శ్రీ ఆంజనేయ ఫర్టిలైజర్ యజమాని కన్నెబోయిన వెంకన్నకు పాఠశాల హెడ్ మాస్టర్ సునీత ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్ మాడ్గులపల్లిలో లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ: సర్పంచ్ నరేష్



**మాడ్గులపల్లి,ఏప్రిల్ 08( జనంసాక్షి):** మండల కేంద్రమైన మాడ్గులపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం ముఖ్యమంత్రి సహాయ నిధి (అఓఖీఈ) చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు అనారోగ్య కారణాలతో ఆసుపత్రి పాలై, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు గ్రామానికి చెందిన ముగ్గురు లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను ప్రజా ప్రతినిధులు, నాయకులు కలిసి పంపిణీ చేశారు లబ్ధిదారుల

**వివరాలు**

ఇండ్ల వెంకటయ్య రూ. 1,24,000/- కట్ట వెంకటరెడ్డి రూ. 60,000/-
తగుళ్ల శిరీష రూ. 32,500/-

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య ఖర్చుల భారం మోయలేని స్థితిలో ఉన్న పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అందుతున్న ఆర్థిక సాయం ఎంతో ఊరటనిస్తుందని తెలిపారు ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తోందని వారు కొనియాడారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పిటిసి పుల్లెంల సైదులు, గ్రామ సర్పంచ్ అర్రూరి నరేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు ఎరుకల వెంకన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ పుల్లెంల నర్సింహా, నాయకులు కట్టా సిద్ధార్థ్ రెడ్డి, వార్డు సభ్యులు మాడ్గుల జానకిరామ్, సుధీర్ నాయకులు గణేష్ రెడ్డి, యాదగిరి, చలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమ కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

**హాలియా మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి**



**హాలియా. ఏప్రిల్ 8 జనంసాక్షి** రైతు సంక్షేమానికి పెద్దపీట వేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని హాలియా మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం నాడు వివిధ గ్రామాల్లో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తే మలేని ధాన్యాన్ని ఐకెపి కేంద్రాన్ని తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని అన్నారు ఈ కార్యక్రమంలో అనుమల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకటరెడ్డి ఏపీఓ లక్ష్మీనారాయణ వివిధ గ్రామాల సర్పంచులు అధికారులు వివిధ గ్రామాల ఐకెపి సభ్యులు రైతులు తదితరులు పాల్గొన్నారు.



## స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయం

**సర్పంచ్ మంత్రి లత స్వామి**



**మోటకొండూరు ,ఏప్రిల్ 8, (జనంసాక్షి)** గ్రామాల అభివృద్ధికి స్వచ్ఛంద సంస్థల సహకారం అవసరమని తేర్యాల సర్పంచ్ మంత్రి లతా స్వామి అన్నారు. వారు బుదవారం తేర్యాల లో స్ట్రీట్ కాస్ స్వచ్ఛంద సంస్థ మేనేజర్ సాత్విక, కో ఆర్డినేటర్ బూరెడ్డి రంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీలో కంప్యూటర్, సిపియు, ప్రింటర్,అంగన్వాడి కేంద్రంలో పిల్లలకి ఆట వస్తువులు, మహిళా సంఘాలకు కుర్చీలు పంపిణీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థల సహకారంతో గ్రామాన్ని ఇంకా ముందుకు తీసుకు వెళ్తామని తెలిపారు .ఈ కార్యక్రమంలో స్ట్రీట్ క్రాస్ స్వచ్ఛంద సంస్థ బృందం సభ్యులు, పంచాయతీ కార్యదర్శి ఉమేష్,ఉప సర్పంచ్ బాజ మోహన్, వార్డు కొలనుపాక రమ్య దుర్గయ్య,పీల్డ్ అసిస్టెంట్ ఉస్మాన్, గ్రామపంచాయతీ కారోబార్ ఇంద్రాల రామ చంద్రు, అంగన్వాడీ టీచర్ రేణుక, మరాఠి మల్లయ్య గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బునాది గాని కాలువ పూర్తి చేయాలి

**సిపిఐ మండల కార్యదర్శి గాదగాని మాణిక్యం**

**ఇంటింటికి సిపిఐ కార్యక్రమంలో భాగంగా కొండాపురంలో పర్యటన - సమస్యలపై ఆరా**




**మోటకొండూరు ,ఏప్రిల్ 8, ( జనంసాక్షి) :**భూనాది కానీ కాలువ పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలనీ సిపి పార్టీ మోటకొండూరు మండల కార్యదర్శి గాదగాని మాణిక్యం అన్నారు. ఇంటింటికి సిపిఐ కార్యక్రమంలో భాగంగా మండలంలోని కొండాపురం గ్రామంలో సిపిఐ నాయకులతో కలిసి గ్రామంలో సమస్యలు ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే పునాది గాని కాలువను పూర్తి చేసి పరిసే ప్రాంత రైతులకు నీరు అందివ్వాలని, ఎన్నికల ఆరు గ్యారంటీలు అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు పసుల నరసింహ, మంచాల రాధమ్మ, మంచాల పద్మ ,ఎండి పాషా, మంచాల మాధవి , మల్లారెడ్డి, మంచాల సుగుణ, తదితరులు పాల్గొన్నారు

# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యను పరిష్కరించాలి

## కనీస వేతనం 26000 ఇవ్వాలి




మేళ్లచెరువు ( జనంసాక్షి)
మేళ్లచెరువు మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మిక సమస్యలను పరిష్కరించాలని ఎంపీడీవో ఆఫీసు ముందు ధర్నా ఎండిఓ కాజా ఆస్కార్ అలీకి మెమోరాండం ఇస్తున్న సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి వట్టేపు సైదులు .ఈ సందర్భంగా సైదులు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులు చాలీచాలని జీతా లతో గ్రామాలలో వెట్టిచాకిరి చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులను అంటరానివాలుగా చూస్తున్నారని వారు అన్నారు .రాష్ట్రంలో ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి గ్రామపంచాయతీ కార్మికులకు అనేకమైన వాగ్దానాలు చేసి ఓట్లేపించుకొని గెలిచిన తర్వాత గ్రామపంచాయతీ కార్మికులకు ఎన్నికలు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం అయిందని వారి విమర్శించినారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 73 .74 రాజ్యాంగం సవరణ ల ప్రకారం మూడంచెల స్థానిక సంస్థలకు నిధులు విడుదల నిర్వహణ పూర్తిస్థాయిలో అందిస్తామని గ్రామపంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పిస్తామని చెప్పి అధికారం లోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు కావస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను ఏమాత్రం పట్టించుకోవడం లేదని వారి సమస్యలను పరిష్కారం చేయటంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వారి విమర్శించినారు.

వెంటనే ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలెక్టర్ మీటింగ్ పెట్టి పెట్టి గ్రామ పంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం చేయడం కోసం కృషి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. కార్మిక సమస్యలపై వారం రోజుల్లో చేయకపోతే ఎంపీడీవో ఆఫీసును ముట్టడి చేస్తామని వారి ప్రభుత్వాన్ని సంబంధిత అధికారులను డిమాండ్ చేసినారు. 13 డిమాండ్ తో కూడిన మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కారం చేయాలి(.1) గ్రామ పంచాయతీ సిబ్బంది వేతనాలను చెల్లించాలి వేతనాలకు బడ్జెట్ కేటాయించాలి గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలి.(2)గ్రామపంచాయతీ సిబ్బందిని కూడా రెండో పి ఆర్ సి పరిధిలోకి తీసుకురావాలి.(3) జీవో నెంబర్ 51 ను సవరించాలి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి పాత కేటగిరిని కొనసాగించాలి (.4) కారోబార్ .బిల్లు కలెక్టలను సహాయ కార్యదర్శులుగా నియమించాలి అర్హులైన సిబ్బందికి ప్రమోషన్లు ఇవ్వాలి (5) గ్రామ పంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత రిటైర్మెంట్ బెనిఫిట్ ఐదు లక్షలు ఇన్సూరెన్స్ ఈఎస్ఐ .పిఎఫ్ సౌకర్యం కల్పించాలి.(6) ఆదివారం సెలవు ఇవ్వాలి.(7) కార్మికులు ప్రపంచవ్యాప్తంగా మేడే పండుగను జరుపుకుంటున్న సందర్భంగా మే.ఒకటో తారీఖున సెలవు ప్రకటించాలి (8) యాసంగి సీజన్లో కార్మికులను ఒక్క పూట పనులు చేయించాలి.(9) ప్రభుత్వ గుర్తింపు కార్డులు ప్రతి కార్మికునికి ఇవ్వాలి.(10) కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లు.ఇళ్ల స్థలాలు ఇవ్వాలి(12) కార్మికులు మరణిస్తే వారసత్వంగా వారి కుటుంబాన్ని ఉద్యోగ అవకాశం ఇవ్వాలి(13) పండగల సందర్భంగా చనిపోయిన కార్మికులకు 20 లక్షలు నష్టపరిహారం ప్రభుత్వం ఇవ్వాలి. ఈ ధర్నా కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు. కార్యదర్శులు.సాదు వెంకన్న .సిహెచ్ వెంకటి, ,వెంకయ్య ,భగవాన్, ఎం సైదులు ,కిరణ్, ఉప్పలమ్మ ,కుమారి, భూలక్ష్మి ,సంధ్య, ఊర్మిళ ,సైదా, నాగరాజు ,ఆనంద్, గోవిందరాజు, వెంకటేశ్వర్లు ,మోష, చంద్రయ్య ,రామకోటి ,తదితరులు పాల్గొన్నారు.



## మూడు నెలలుగా పస్తులు ఉంటున్న గ్రామపంచాయతీ కార్మికులు

- వేతనాలు అందక.. గ్రామపంచాయతీ కార్మికుల అవస్థలు
- గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలి
- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య

**మర్రిగూడ, ఏప్రిల్ 8 (జనంసాక్షి):** గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలి అని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య అన్నారు. బుధవారం మర్రిగూడ మండలంలో సిఐటియు కార్యాలయంలో తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మండల కమిటీ సమావేశం రామావత్ రాజు నాయక్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య హాజరై మాట్లాడుతూ మండలంలో గ్రామపంచాయతీ కార్మికులకు మూడు నాలుగు నెలల నుండి వేతనాలు లేక చాలీచాలని వేతనాలతో కుటుంబం పస్తులు ఉండే పరిస్థితి ఏర్పడింది అని అన్నారు. కార్మికుల సమస్యలను పట్టించుకునే నాధుడే లేడు అని కార్మికులతో వెట్టి చేయించుకుంటున్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీని అమలు చేయాలని మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని ఉద్యోగ భద్రత పిఎఫ్ సౌకర్యం కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు రామవతు రాజు నాయక్, నక్క నరసింహ, సిల్వర్ మహేష్, మాడుగుల శ్రీను,జిల్లా అమృత,పెరుమాండ్ల మంజుల,ఆవుల ముత్తయ్య, ఊరు పక్క అరవిందు తదితరులు పాల్గొన్నారు.



## నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

**సూర్యాపేట(జనంసాక్షి):**
ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించాలని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు.బుధవారం జిల్లా కేంద్రంలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన సంగీత హాస్పిటల్ ను వారు ప్రారంభించి మాట్లాడారు.సూర్యాపేట అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని అన్నారు.సంగీత హాస్పిటల్ లో అత్యాధునిక వైద్య సదుపాయాలతో ప్రజలకు సేవలను అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండీ అంజద్ అలి, మున్సిపల్ కౌన్సిలర్లు గుణగంటి హేమసతీష్, కొండపల్లి దిలీప్ రెడ్డి, నాగుల వాసు, షేక్ జహీర్, పిల్లల భవాని రమేష్, పిసిసి ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ చింతమల్ల రమేష్,మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, శ్రీదండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఏలిమినేటి అభినయ్, సేవాదల్ చీఫ్ ఆలేటి మాణిక్యం,నాయకులు మద్దెబోయిన శ్రీనివాస్, వాజిద్, రాచకొండ శ్రీనివాస్, దొంతిరెడ్డి సైదిరెడ్డి, డాక్టర్ సంగీత, కుంభజడ బాలగంగాధర్, చిన్నపాక యాదగిరి, మానస,అర్వపల్లి గ్రామ సర్పంచ్ విద్యాసాగర్, భైరబోయిన మహారాజ్, కార్తీక్, వంశీ, స్వరూప తదితరులు పాల్గొన్నారు.






## ఘనంగా మజీద్ బాబా జన్మదిన వేడుకలు

### ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి శుభాకాంక్షలు



**భువనగిరి, ఏప్రిల్ 8 (జనంసాక్షి) :** భువనగిరి పట్టణంలోని ఏకే ప్యాలెస్‌లో నిర్వహించిన ఎం.ఏ. మజీద్ బాబా జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి మజీద్ బాబాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఎం.ఏ. మజీద్ బాబా వ్యాపార రంగంలోనే కాకుండా రాజకీయ రంగంలో కూడా విశేష సేవలు అందిస్తూ సమాజానికి తోడ్పాటు అందిస్తున్నారని కొనియాడారు. ఆయన కుటుంబ సభ్యులపై అల్లాహ్ ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవైస్ చిష్తీ, మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజూల వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబు రావు, మండల అధ్యక్షుడు ఎలామినేటి కృష్ణారెడ్డి, కౌన్సిలర్ ఎండీ షఫీక్ అహ్మద్, లాయిక్ అహ్మద్, బురహన్ లాల్ రాజ్, పోత్నాక్ ప్రమోద్ కుమార్, పిన్నేటి స్టాండ్లీ, అలీం, అజార్, ఫహీమ్, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమ కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

### హాలియా మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి

**హాలియా. జనంసాక్షి ఏప్రిల్ 8**
రైతు సంక్షేమానికి కొత్తపేట వేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని హాలియా మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం నాడు వివిధ గ్రామాల్లో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిందని రైతులు సద్విని చేసుకోవాలని కోరారు. తే మలేని ధాన్యాన్ని ఐకెపి కేంద్రాన్ని తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని అన్నారు ఈ కార్యక్రమంలో అధికారులు వివిధ గ్రామాల ఐకెపి సభ్యులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సామ్రాజ్యవాద శక్తులకు తలొగ్గిన మోడీ

**కోదాడ,( జనంసాక్షి):**
దేశంలో రక్షణ, రైల్వే రంగాలలో మోడీ ప్రభుత్వంవిదేశీ ప్రత్యక్ష పెట్టబడులను ఆహ్వానించడం దేశ ప్రయోజనాలను సామ్రాజ్యవాదులకు తాకట్టు పెడుతున్నట్లు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాసరావు విమర్శించారు. భ సిపిఐ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఇంటింటా కార్యక్రమంలో భాగంగా బాలాజీ నగర్ రామ్మూర్తి నగర్, బాబు నగర్, వెంకటేశ్వర నగర్ లలో పర్యటించిన సందర్భంగా మాట్లాడుతూ గడపగడపకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకుంటూ ప్రభుత్వం నుంచి రావాల్సిన సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందడం లేదని పేర్కొన్నారు. ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని కేంద్ర ప్రభుత్వ నియంతృత్వ పోకడలతో రైతాంగానికి, పేద ప్రజలకు, కార్మికులకు తీరని నష్టం జరుగుతుందని ఆయన ఆవేదన చెందారు.
గొప్పలకు పోయి దేశ ప్రధాని భారతదేశాన్ని అప్పుల కుప్పగా తయారు చేస్తున్నారని అభివృద్ధికి ఆమడ దూరంలో దేశం ఉందని మత ఉన్మాదను రెచ్చగొడుతూ పరిపాలన గాలికి వదిలేసి విదేశాలలో విహారయాత్రలు జరుపుతున్నారని ఇలాంటి దేశ ప్రధాని నరేంద్ర మోడీని ఇంటికి సాగనంపాలని ఆయన పిలుపునిచ్చారు రానున్న రోజుల్లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఐ మరిన్ని పోరాటాలకు సిద్ధమవుతుందని ఆయన తెలిపారు నిత్యం ప్రజల పక్షాన పోరాటాలు కొనసాగిస్తున్న పార్టీకి ఆర్థిక తోడ్పాటు ఇవ్వాల్సిందిగా ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్.కె లతీఫ్ నాయకులు లింగయ్య రెహమాన్ మోసిన్ గోపి నాయక్ తదితరులు పాల్గొన్నారు.





# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణి

**హుజూర్ నగర్, (జనంసాక్షి):**
పట్టణంలోని 19 వ వార్డు ఇంచార్జ్, టిపిసిసి రాష్ట్ర మాజీ జాయింట్ సెక్రటరీ ఎండి.అజీజ్ పాషా ఆధ్వర్యంలో బుధవారం 19 వ వార్డు లబ్ధిదారుడు షేక్ అబ్దుల్ రఫీ కి చెక్కు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో మంత్రి ఉత్తమ్ చొరవతో రాష్ట్రంలోనే ఎక్కడ లేని విధంగా హుజూర్ నగర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీర్చిదిద్దుతూ, ఆపదలో ఉన్న అర్హులైన పేద ప్రజలకు వారికి సీఎం సహాయ నిధి నుండి వైద్య ఖర్చుల నిమిత్తం అన్ని వర్గాల నిరుపేద ప్రజలకు అత్యధికంగా బిల్లులు మంజూరు చేయిస్తున్న ఘనత మంత్రి ఉత్తమ్ కే దక్కిందని వారన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సమ్మెట సుబ్బరాజు, బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శిబొడ్డు గోవిందరావు, జుట్టుకొండ సత్యనారాయణ, చింతకాయల సైదులు యాదవ్, సోషల్ మీడియా కొత్తూరు క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# యాచారంలో పేకాట స్థావరం పై దాడి

## ఐదుగురు పట్టివేత



**హాలియా, మార్చి 8 జనంసాక్షి:** అనుముల మండలం యాచారం గ్రామ పరిసర ప్రాంతంలో పేకాట ఆడుతున్న వారిపై పోలీసులు దాడి చేసి ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు. మరో వ్యక్తి అక్కడి నుంచి పరారయ్యాడు. ఎస్సై సాయి ప్రశాంత్ తెలిపిన వివరాల ప్రకారం..పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారంతో మార్చి 7, 8 తేదీల మధ్య అర్ధరాత్రి సమయంలో ఈ దాడి నిర్వహించారని.. సంఘటనా స్థలంలో పేకాట ఆడుతున్న వారిని పట్టుకొని వారి వద్ద నుంచి నగదు రూ. 2,500తో పాటు డిజిటల్ లావాదేవీల ద్వారా రూ. 13,000, ఆరు మొబైల్ ఫోన్లు, మూడు ద్విచక్ర వాహనాలు, పేకాట కార్డులు స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘటనపై తెలంగాణ గేమింగ్ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.పట్టుబడిన వారిలో యాచారం గ్రామానికి చెందిన ఇరిగి శ్రీను, సింగారపు దాసు, వేముల కోటయ్య, గుంజ ముత్యాలు, ఇరిగి రామకృష్ణ ఉన్నారు. పరారీలో ఉన్న చిట్టిమల్ల నాగయ్య కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు..





# దళిత రత్న అవార్డు గ్రహీత కోటపాటి రుక్మారావు కి ఘన సత్కారం

**ఖమ్మం,(జనంసాక్షి):** షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ, మహనీయుల జయంతోత్స వ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 5వ తేదీన హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఫోరం, ఖమ్మం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు రాష్ట్రస్థాయి “దళిత రత్న” అవార్డు అందుకొని విశిష్ట గౌరవాన్ని పొందారు. విద్యార్థుల సంక్షేమం, హాస్టల్ వ్యవస్థ బలోపేతం, మరియు సమాజ సేవలో ఆయన చేసిన విశేష కృషికి ఈ పురస్కారం లభించడం గర్వ కారణంగా నిలిచింది. ఈ సందర్భంగా 2025 హెచ్ డబ్ల్యు ఓస్ (వసతి గృహ సంక్షేమ అధికారులు) బ్యాచ్ తరపున కోటపాటి రుక్మారావు ని హృదయపూర్వకంగా అభినందిస్తూ, వారిచే కేక్ కట్ చేయించి, ఘనంగా సన్మానించడం జరిగింది. వారి సేవా స్ఫూర్తి, సమర్థ నాయకత్వం, మరియు సమాజాభివృద్ధి పట్ల ఉన్న అంకిత భావం యువతకు ఆదర్శప్రాయమని ఈ సందర్భంగా పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారులు ఎన్. రమేష్, కే. నరేందర్, కే. నరేష్ , సిహెచ్. హనుమంతరావు, ఈ.కృష్ణంరాజు, ఎస్.రాజేశ్వరరావు, పి.శ్రీను బాబు, కే. వెంకటేశ్వర్లు, కె. రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నాంచారిపేట గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

### పాల్గొన్న సర్పంచ్ బెల్లి మల్లేష్,ఐ ఎస్ ఏ లు మహేందర్ యాదవ్,అనిత



**మోటకొండూరు, ఏప్రియల్ 8 (జనంసాక్షి) :** మోటకొండూరు మండలం నాంచారి పేట గ్రామంలో పశుసంవర్ధక శాఖ సహకారంతో 145 పశు వులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసే కార్యక్రమం నిర్వహించారు . కార్యక్రమంలో పశువైద్యాధికారుల బృందం గ్రామములోని పాడి పశు వులకు, ఎద్దులకు ఉచితంగా టీకాలు వేసింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ బెల్లి మల్లేశ్ పశువులకు గాలికుంటు వ్యాధి రాకుండా ముందస్తుగా టీకాలు వేయించడం వల్ల రైతులు ఆర్థిక నష్టాల నుండి బయటపడతారని తెలిపారు. గ్రామంలోని ప్రతి రైతు తమ పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని వారు కోరారు. పశువుల పోషణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యాధి లక్షణాలు కనిపించినప్పుడు వెంటనే డాక్టర్లను సంప్రదించాలని అధికారులు రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఐ ఎస్ ఏ లు మహేందర్ యాదవ్, అనిత ఉప సర్పంచ్ గంధమల్ల రేణుక, రైతులు మామిడి సాయి రెడ్డి ,మామిడి వెంకటరెడ్డి ,గంధమల్ల మహేందర్, బెల్లి శ్రీకాంత్ ,ముసుకు బాల్రెడ్డి ,ముసుకు పెంటారెడ్డి, తదితర రైతులు పాల్గొన్నారు.

# ఎండాకాలంలో ఆరోగ్య విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు

తిరగకపోవడం, వదులైన కాటన్ దుస్తులు ధరించడం, బయటకు వెళ్లేటప్పుడు గొడుగు,టోపీ, సన్ గ్లాసెస్ వాడటం చాలా ముఖ్యం. వేడి చేసే మసాలా ఆహారాలకు దూరంగా ఉండి,పండ్లు,కీరదోస తీసుకోవాలి.ఎండాకాలంలో ముఖ్యంగా దాహం వేయకపోయినా నీరు, నిమ్మరసం, మజ్జిగ, ఓఆర్ఎస్, కొబ్బరి బొండాలు తరచుగా తీసుకుంటూ ఉండాలి.లేత రంగులు కలిగిన వదులైన కాటన్ దుస్తులు ధరించాలి.ఎండలో వెళ్ళేట ప్పుడు కళ్ళజోడు,టోపీ,గొడుగు ఉపయోగించాలి.ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 4 గంటల వరకు బయట తిరగడం తగ్గించాలి. తేలికైన అరిగే ఆహారం,పండ్లు, కీరదోస,పుచ్చకా య,కర్బుజ వంటి నీటి శాతం ఎక్కువ గా ఉండే ఆహారాన్ని తీసుకోవాలి.కారం ,మసాలా,వేపుడు పదార్థాలు,మాంసా హారం తగ్గించాలి.బయటకు వెళ్ళే ముందు సన్‌స్క్రీన్ లోషన్ రాసుకోవాలి ,చర్మంపై తేమ ఉండేలా చూసుకోవాలి .ఉదయం,సాయంత్రం వేళల్లో కిటికీలు, తలుపులు తెరిచి ఉంచి గాలి వచ్చేలా చూసుకోవాలి.ఫ్రిజ్ నీళ్ల కంటే కుండలో ని నీరు తాగడం మంచిది ఏమైనా అలసట,తలనొప్పి,వాంతులు,కళ్ళు తిరగడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే చల్లని ప్రదేశంలో విశ్రాంతి తీసుకోవాలి,ఇబ్బందిగా ఉంటే డాక్టర్ ని సంప్రదించాలి.

# ప్రభుత్వ ఆసుపత్రిలో దొంగలు




**ఖమ్మం, (జనంసాక్షి ) :** ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ద్విచక్ర వాహనాలు చోరీకి గురవుతున్నాయని దొంగలను పట్టుకోవడంలో అటు అధికారులు ఇటు పోలీసు యంత్రాంగం పూర్తిగా విఫలమైందని బిజెపి టూ టౌన్ అధ్యక్షులు ధనియాకుల వెంకటనారాయణ ఆరోపించారు. బుధవారం వాహనాలు చోరీకి గురవుతున్న విషయం తెలుసుకొని ప్రభుత్వ ఆసుపత్రి ముందు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్య కారణాలవల్ల వివిధ ప్రాంతాల నుండి ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి వాహనాలు ద్వారా వచ్చేవారికి దొంగలు చుక్కలు నరకం చూపిస్తున్నారని, రోగి సహాయకులు, రోగిని చూసేందుకు వచ్చిన బంధువులు వారి వాహనాలను ఆస్పత్రి ఆవరణలో పార్కింగ్ చేస్తుంటారు. రోగులు వారి బాధల్లో వారు ఉంటే ఇదే అదునుగా భావించి కొందరు దొంగలు రెక్కీ నిర్వహించి వాహనాలకు హ్యాండిల్ లాక్ వేసినప్పటికీ. బైక్ లను దొంగిలించడం పరిపాటిగా మారింది. గతంలో సైతం బైకులు పోయిన ఘటనలు ఉన్నప్పటికీ ఇటు వైద్యాధికారులు, అటు పోలీసు అధికారులు ఎలాంటి భద్రత చర్యలు చేపట్టకపోవడం బాధాకరం అన్నారు. ఆసుపత్రి ఆవరణలో సీసీ కెమెరాలు ఉన్నప్పటికీ కేవలం కెమెరాలు చూసేందుకు తప్ప ఎక్కడ పని చేయకపోవడం తో ఇదంతా కూడా ఆసుపత్రి వర్గాలకు సంబంధించి చోరీలు జరుగుతున్నాయనే ఆరోపణలు లేకపోలేదన్నారు. ఎందుకంటే ఆసుపత్రి ఆవరణలో ఎక్కడ సీసీ కెమెరాలు పనిచేయడం లేదనే విషయం ఆసుపత్రి వర్గాలకు తప్ప మరెవరికి తెలిసే విషయం లేదు. గతంలో టోకెన్ ఇచ్చి వచ్చే వారికి ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా చేసేవారు,కానీ వాహనాల పార్కింగ్ ను ఓ కాంట్రాక్టర్ లీజు తీసుకొని నడిపిస్తున్న క్రమంలో సోమవారం ఒక్కరోజే మూడు ద్విచక్ర వాహనాలు చోరీకి గురవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఆసుపత్రిలో పనిచేసే ఉద్యోగులు, జర్నలిస్ట్ ల వాహనాలకే దిక్కు లేకుంటే ఇక సామాన్యుల పరిస్థితి ఏంటి అంటూ ఆయన ప్రశ్నించారు. అనారోగ్య కారణాలతో ఆసుపత్రికి వస్తున్న సామాన్యుల వాహనాలకు భద్రత లేకపోవడంతో ప్రభుత్వ ఆసుపత్రికి రావాలంటే జంకుతున్నారని,అసలే అనారోగ్యాలు ఆపై వాహనాలు చోరీకి గురవడంతో ఇక ఏం చేయాలో దిక్కు తోచని స్థితిలో సామాన్యులు అల్లాడుతున్నారన్నారు. ఇప్పటికైనా అటు పోలీస్ యంత్రాంగం, ఆసుపత్రి వర్గాలు సరైన చర్యలు చేపట్టి సామాన్యుల వాహనాలను కాపాడేందుకు చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు కోరుతున్నారు.లేని యెడల ఆందోళన చేస్తామని హెచ్చరించారు.జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ ప్రభుత్వ ఆసుపత్రిలో నిఘా ఏర్పాటు చేయకపోవడం సిగ్గు చెటని ఇప్పటికే ఎంతో మంది సామాన్యుల వాహనాలు పోయి ఇబ్బంది పడుతున్నారాన్నారు.అసలు ఆసుపత్రి వర్గాలు ఎం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. అధికారులు ఇటు మంత్రులు దృష్టి సారించకపోవడం తోనే వాహన చోదకులు పెరిగిపోతున్నారని ఆరోపిం చారు. ఇప్పటికైనా వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో సీసీ కెమెరాల నిఘా ఏర్పాటుచేసి ఆసుపత్రికి వస్తున్న వారి వాహనాలను కాపాడాలని ఆయన డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమం లో ×తాజనూత భద్రం, రుద్ర గాని మాధవ్, పాశం శ్రీనివాసరెడ్డి, ఈశ్వర ప్రగడ లలిత దాసరి వీర భద్రం, ఇనుగుర్తి ఉపేంద్ర, శ్రీజర్ల వెంకట్ ఉన్నారు.



## అంతర్గత రహదారులు అన్నీ సిసి రోడ్లుగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యం

### డా.కోట రాంబాబు

**మధిర, ఏప్రిల్ 07 (జనంసాక్షి):**
గ్రామాల్లో మట్టి రోడ్లు గా ఉన్న అంతర్గత రహదారులను సిసి రోడ్లుగా మార్చడమే లక్ష్యంగా ప్రభుత్వం కోట్లాది రూపాయల నిధులను కేటాయిస్తుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డా. కోట రాంబాబు అన్నారు. మండలంలోని నిదానపురం గ్రామంలో గురువారం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి నిధులతో నిర్మించనున్న సిసి రోడ్డుకు వారు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలకు ఎంపీ కోటా నుండి సిసి రోడ్ల కు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా మధిర నియోజకవర్గంను అభివృద్ధి పథంలో ఉరుకులు పెట్టిస్తున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కు నియోజకవర్గ ప్రజలు రుణపడి ఉంటారన్నారు.ఈ కార్యక్రమంలో టెలికం అడ్వైజరీ కమిటీ మెంబర్ అమరవాది సత్యనారాయణ రెడ్డి, గ్రామ సర్పంచ్ రత్నకుమారి, కటికల సీతారామి రెడ్డి, బొగ్గుల వీరారెడ్డి, చావలి రామరాజు, ఐలూరి జనార్ధన రెడ్డి, కపిలవాయి సత్యనారాయణ రాజు, వెంపాటి ప్రభాకర్, రమేష్, ఇర్మియా, అక్కినపల్లి నాగేశ్వరరావు, సోమ రవికాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు సీజ్ చేసిన ఇసుక బహిరంగ వేలం

**బూర్గంపహాడ్ ఏప్రిల్ 08 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలంలో నాగినేనిప్రోలు రెడ్డిపాలెంతో పాటు ఆయా గ్రామాల్లో అక్రమంగా నిల్వచేసిన ఇసుక స్టాక్ పాయింట్లలోని 83 ట్రిప్పుల ఇసుకకు గురువారం ఉదయం బహిరంగ వేలం వేయడం జరుగుతుందని తహశీల్దార్ కేఆర్ కె ప్రసాద్ బుధవారం తెలిపారు. బహిరంగ వేలం పాట ఉదయం 11 గంటలకు పోలీసు, మైనింగ్ శాఖల సమక్షంలో జరుగుతుందని తహశీల్దార్ తెలిపారు. ఆసక్తి కలిగిన వారు వేలంపాటలో పాల్గొనాలని సూచించారు.

## గ్రామాభివృద్ధికి అంకితమైన జీవితం ముగిసింది?

**కోటనాగభూషణం గారి మృతి రాయపట్నంలో విషాదం**

**విశ్రాంత ఉపాధ్యాయుడు, ప్రజాహితానికి కట్టుబడి పనిచేసిన మాజీ సర్పంచ్‌కు అశ్రునివాళి**

**సేవా భావం, నిష్కళంక నాయకత్వానికి ప్రతీక**

**మధిర, ఏప్రిల్ 07 (జనంసాక్షి):**
ఖమ్మం జిల్లా మధిర మండలం రాయపట్నం గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు, మాజీ సర్పంచ్ కోటనాగభూషణం మృతి గ్రామాన్ని విషాదంలో ముంచెత్తింది. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఇటీవల కోలుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా, ఈ రోజు మధ్యాహ్నం అస్వస్థతకు గురై మధిరలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగిన కాలంలోనే ఆయన అనేక మంది విద్యార్థుల జీవితాలను మార్గదర్శనం చేశారు. క్రమశిక్షణ, విలువలతో కూడిన విద్యను అందిస్తూ మంచి గురువుగా గుర్తింపు పొందారు. విద్యా సేవతో పాటు సమాజ సేవలోనూ అడుగుపెట్టి గ్రామ సర్పంచ్‌గా ఎన్నికై రాయపట్నం అభివృద్ధికి తన వంతు కృషి చేశారు."ఒక మంచి గురువు జీవితాలను మార్చగలడు? ఒక మంచి నాయకుడు సమాజాన్ని మార్చగలడు" అన్న మాటను తన జీవితంతోనే నిజం చేసిన వ్యక్తి కోటనాగభూషణం.గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారం, సామాజిక సమానత్వం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారు. ముఖ్యంగా వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి కట్టుబడి పనిచేసిన ఆయన, మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజీవన్ రామ్ విగ్రహాన్ని గ్రామంలో ఏర్పాటు చేయించి దళిత సమాజంలో ఐక్యతను బలోపేతం చేశారు. "పదవులు శాశ్వతం కావు? కానీ సేవ చేసిన గుర్తింపు మాత్రం శాశ్వతం" అనే సూత్రాన్ని ఆయన తన పనులతో చాటిచెప్పారు.ప్రజలతో ఎల్లప్పుడూ సన్నిహితంగా మెలిగి, ఎవరికైనా సమస్య వచ్చినప్పుడు ముందుండి సహాయం చేయడంలో ఆయన ముందుండేవారు. నిజాయితీ, నిబద్ధత, సేవా తత్వం కలిగిన వ్యక్తిగా గ్రామ ప్రజల గుండెల్లో ప్రత్యేక స్థానం సంపాదించారు."మంచి మనిషి వెళ్ళిపోతే ఒక కుటుంబం కాదు? ఒక గ్రామం మొత్తం ఖాళీ అయినట్టు అనిపిస్తుంది" అంటూ గ్రామస్తులు భావోద్వేగంతో ఆయనను స్మరించుకున్నారు.



శ్రీ కోట నాగభూషణం గారు

ఆయన మరణ వార్త తెలియగానే గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది. ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో ఆయన నివాసానికి చేరుకుని చివరి నివాళులు అర్పిస్తున్నారు. ఆయన చేసిన సేవలు, చూపిన మార్గం రాబోయే తరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని పలువురు అభిప్రాయపడుతున్నారు. కోటనాగభూషణం వంటి సేవా తత్వం కలిగిన నాయకుల కొరత సమాజానికి తీరని లోటు అని గ్రామ ప్రజలు వేదన వ్యక్తం చేస్తున్నారు. ఆయన జ్ఞాపకాలు, విలువలు రాయపట్నం గ్రామ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని వారు తెలిపారు.

## ఎంపి బంజర్లో చలివేంద్రం ప్రారంభం

**బూర్గంపహాడ్ ఏప్రిల్ 08 (జనంసాక్షి)**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల పరిధిలోని మోరంపల్లిబంజర్ ప్రధాన కూడలిలో ప్రయాణీకులు, బాటసారుల సౌకర్యార్థం సర్పంచ్ బొర్రా సుభద్ర ఉపసర్పంచ్ పొక్కుల రవితో కలిసి బుధవారం చలివేంద్రం ప్రారంభించారు. సర్పంచ్ మాట్లాడుతూ వేసవిని దృష్టిలో ఉంచుకుని ప్రయాణాల నిమిత్తం వచ్చే వారికి, బాటసారులకు, గ్రామస్థులకు మంచినీటిని అందించేందుకు ఈ చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజలు చలివేంద్రాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పొక్కుల రవితో పాటు పాలకవర్గ సభ్యులు పుల్లారెడ్డి, నాగిరెడ్డి, గ్రామస్థులు, దుకాణదారులు పాల్గొన్నారు.



## కార్మికుల సమస్యలు గాలికొదిలేసిన ఐటీసీ యాజమాన్యం

**కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ డిమాండ్**

**బూర్గంపహాడ్ ఏప్రిల్ 08 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- రెండు వారాలుగా కాంట్రాక్టు కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం రిలేదీక్షలు చేపట్టినా ఐటీసీ యాజమాన్యం ఆ సమస్యలను గాలికొదిలేసిందని, చర్చలకు కూడా పిలవకుండా తాత్సారం చేస్తుందని కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ కన్వీనర్ పాటి సోమిరెడ్డి, కో-కన్వీనర్లు సానికొమ్ము రామచంద్రారెడ్డి, బల్లెం నాగయ్య, ఎండీ యాకూబ్పేషాలు హెచ్చరించారు. బుధవారం రిలేనిరాహారదీక్షలు 14వ రోజుకు చేరుకోవడంతో ఈ దీక్షల్లో తోకల నరేష్, ప్లాంటేషన్ మహిళా కార్మికులు బోళ్ల సమ్మక్క, దార్ల కవిత, పట్రా సుమిత్ర, గంధం సిరిలు పాల్గొని మద్దతు పలికారు. ఈ సందర్భంగా జేఏసీ బాధ్యులు మాట్లాడుతూ 14 రోజులు పూర్తయినా ఐటీసీ యాజమాన్యం నుంచి ఎలాంటి పిలుపులేదని, కార్మికుల సహనాన్ని పరీక్షిస్తే ముమ్ముందు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని, ఇప్పటికైనా ఐటీసీ యాజమాన్యం దిగి వచ్చి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, లేదంటే సమ్మెబాట పట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ రిలే దీక్షల్లో జేఏసీ సభ్యులు ఆకిని సర్వేశ్వరరావు, కందాల వెంకటరెడ్డి, సుంకిరెడ్డి వెంకటరెడ్డి, మర్రి వెంకటరెడ్డి, చుక్కపల్లి బాలాజీ, సూరిశెట్టి జగదీష్, కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

## స్మార్ట్ కిడ్జ్ లో సంబురంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

○ ప్రత్యేక ఆకర్షణగా విద్యార్థుల ఫోటోలతో మెమెంటోల బహుకరణ

**ఖమ్మం ఏప్రిల్ 8, (జనంసాక్షి) :**
స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో బుధవారం ప్రైమరీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే వేడుకలు సంబరంగా జరిగాయి. గత తొమ్మిది సంవత్సరాలుగా స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో విద్యా బుద్ధులు నేర్చుకుని చివరి ప్రైమరీ విద్యా సంవత్సరం పూర్తి చేసుకున్న శుభసందర్భంగా ఈ గ్రాడ్యుయేషన్ డే వేడుకలను పాఠశాలలో ఉత్సాహంగా నిర్వహించారు. ప్రైమరీ విద్య పూర్తి చేసుకున్న విద్యార్థులు ప్రత్యేక గ్రాడ్యుయేషన్ వస్త్రధారణలో నెత్తిపై గ్రాడ్యుయేషన్ టోపీ ధరించి ఈ వేడుకలలో నేత్రపర్వంగా పాల్గొన్నారు. పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య విద్యార్థు లకు గ్రాడ్యుయేషన్ పట్టాలను అందజేశారు. విద్యార్థుల ఫోటోలతో మెమెంటోలు బహుకరించడంతో వారి ఫోటోలతో ఉన్న మెమెంటోను అందుకున్న విద్యార్థులు మురిసిపోయారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ తమ పాఠశాలలో ప్లే గ్రూపులో చేరిన విద్యార్థులు, గత 9 సంవత్సరాలుగా విద్యార్థులు పాఠశాలలో అన్ని తరగతులను పూర్తి చేసుకుని ఐదవ తరగతిలో గ్రాడ్యుయేషన్ పట్టాలను అందుకోవడం హర్షనీయమన్నారు. తమ పాఠశాలలో విద్యార్థులను చదువుతోపాటు క్రీడా,సాంస్కృతిక, ఒలంపియాడ్, ఇన్స్పైర్-సైన్స్ ఎక్స్పో, మహనీయుల జయంతోత్సవాలు, పర్వదినాలు, వార్షికోత్సవాలు నిర్వహించి విద్యార్థులను ఆల్రౌండర్లుగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. తమ పాఠశాలకు విద్యార్థుల తల్లిదండ్రులు ఎల్లప్పుడూ వెన్నుదన్నుగా నిలుస్తూ తమ సంపూర్ణ సహకారాన్ని అందిస్తున్నారని, ఇదేవిధంగా భవిష్యత్తులోనూ తమ పాఠశాలకు సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.







## మేళ్లచెరువులో విషాద ఛాయలు

**మేళ్లచెరువు (జనంసాక్షి):**
మేళ్లచెరువు మండల కేంద్రానికి చెందిన జనిగ నరసింహారావు కుటుంబ సభ్యులతో కలిసి ణా29ు 7150 నెంబర్ గల అశోక్ లేలాండ్ వాహనంలో దురాజ్ పల్లి లింగమంతుల గట్టు వద్ద ముక్కులు చెల్లించుకోవడానికి వెళ్లే క్రమంలో





శ్రీ ఏచర్ల ముత్యాలమ్మ తల్లి గుడి వద్ద కొబ్బరికాయ కొట్టి, మొక్కులు చెల్లించిన అనంతరం దురాజ్పల్లి పెద్దగట్టుకు బయలుదేరే క్రమంలో తెల్లవారుజామున ఓఖ13 ఉః5716 నెంబర్ గల ఐచర్ డిసిఎం వెహికల్ అతివేగముగా వచ్చి వీరి వాహనాన్ని వెనక నుండి బలంగా ఢీకొనగా అందులో ఉన్న 20 మందికి గాయాలు కాగా, జనిగా సతీష్ జనిగా నరసింహారావు ఇద్దరు మరణించారు గాయపడిన వారు సూర్యాపేట గవర్నమెంట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు.



# అమ్మతనానికి 'సుగుణ' హారతి

- ఆడబిడ్డ పుడితే అంతా ఉచితం
- కన్నవారి కళ్లల్లో ఆనందపు సిరులు..
- ఖమ్మం వైద్యలోకంలో 'మహాలక్ష్మి' యజ్ఞం






**ఖమ్మం, (జనంసాక్షి):**
సృష్టిలో అమ్మతనం అంత కమ్మని అనుభూతి మరొకటి లేదు. నవమాసాలు మోసి, ప్రాణాన్ని పణంగా పెట్టి మరో ప్రాణానికి జన్మనిచ్చే తల్లికి.. పుట్టబోయే బిడ్డ ఒక తీపి జ్ఞాపకం కావాలి. కానీ, నేటి కాలంలో ఆ మధుర జ్ఞాపకం కాస్తా 'ఆర్థిక భారంగా' మారుతోంది. ఆసుపత్రి గడప తొక్కడమే ఆలస్యం.. వేలల్లో, లక్షల్లో ఖర్చుల లెక్కలు సామాన్యుడి గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్నాయి. దీనికి తోడు 'ఆడపిల్ల' పుడితే భారమనే పాతకాలపు ఆలోచనలు అక్కడక్కడా ఇంకా కనిపిస్తూనే ఉన్నాయి. ఇలాంటి తరుణంలో ఖమ్మం గడ్డపై ఒక మానవీయ ముందడుగు పడింది. "ఆడపిల్ల ఇంటికి భారం కాదు.. సాక్షాత్తు ఆ మహాలక్ష్మి అడుగు" అని చాటిచెబుతూ 'సుగుణ హాస్పిటల్' అభయహస్తం అందిస్తోంది.

**- అమ్మ మనసుతో.. అండగా నిలిచి..**

గత రెండు దశాబ్దాలుగా ఖమ్మం పరిసర జిల్లాల ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారు సీనియర్ వైద్యురాలు డాక్టర్ సుగుణ. కేవలం వైద్యం అందించడమే కాకుండా, పేదల కష్టాలను కళ్లారా చూసిన ఆమె.. హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ ధనాల ప్రసాద్ చౌదరితో కలిసి ఒక సాహసోపేతమైన, సుందరమైన నిర్ణయం తీసుకున్నారు. ఖరీదైన కార్పొరేట్ వైద్యం అందుబాటులో లేని పేద గర్భిణులకు భరోసానిస్తూ, రాబోయే మూడు నెలల పాటు (ఏప్రిల్, మే, జూన్) ఒక అద్భుతమైన అవకాశాన్ని ప్రకటించారు.

**ప్రసవం ఏదైనా.. ఆడబిడ్డ పుడితే 'ఉచితమే'.**

సాధారణంగా ప్రసవం అంటేనే వేల రూపాయల మందులు, ఆపరేషన్ ఖర్చులు, బెడ్ ఛార్జీల భయం ఉంటుంది. కానీ సుగుణ హాస్పిటల్ ప్రకటించిన ఈ 'మహాలక్ష్మి పథకం' పేదలకు ఊరటనిచ్చే దివ్య ఔషధంగా మారనుంది.

– ఆసుపత్రిలో చేరిన గర్భిణికి ఆడబిడ్డ జన్మిస్తే.. ఆ ప్రసవం సాధారణమైనా, అత్యవసర పరిస్థితిలో చేసే సిజేరియన్ అయినా సరే.. ఒక్క రూపాయి కూడా ఫీజు తీసుకోకూడదని నిర్ణయించారు.

– ఖమ్మం జిల్లాతో పాటు సూర్యపేట, నల్గొండ, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల నిరుపేదలు ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవచ్చు.

**- వివక్షపై వినూత్న యుద్ధం**

ఆడపిల్ల పుడితే ముఖం చాటేసే సమాజం కాదు.. పండగ చేసుకునే రోజులు రావాలి అన్నదే డాక్టర్ సుగుణ ఆకాంక్ష. అందుకే, కేవలం వైద్య సేవలే కాకుండా, ఆడపిల్లల పట్ల ఉన్న వివక్షను రూపుమాపేందుకు ఆమె తన వంతుగా ఈ సేవా యజ్ఞాన్ని చేపట్టారు. ఖమ్మం బోనకల్ రోడ్డులోని చర్చి కాంపౌండ్ వద్ద ఉన్న ఈ ఆసుపత్రి, ఇప్పుడు వేలాది మంది తల్లులకు ఒక ఆశ్రయంగా మారింది.

**- ముందస్తు నమోదు అవసరం..**

ఈ అపురూప అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనుకునే వారు ముందస్తుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఆసుపత్రి యాజమాన్యం కోరుతోంది. అందుకోసం ఫోన్ నంబర్లు 8883108108, 7661999222, 8465929929 అందుబాటులో ఉంచారు. వైద్యం వ్యాపారమయమైన వేళ.. మానవత్వమే ప్రాణవాయువుగా సుగుణ హాస్పిటల్ సాగిస్తున్న ఈ ప్రయాణం మరెందరో వైద్యులకు స్ఫూర్తిదాయకం. అమ్మతనానికి గౌరవం, ఆడబిడ్డకు స్వాగతం పలుకుతున్న ఈ నిర్ణయం ఖమ్మం చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయంగా నిలిచిపోనుంది.



## పులిచింతలలో కార్మికుల నిరవధిక అమరణ నిరాహార దీక్ష

**చింతలపాలెం(జనంసాక్షి)**
సూర్యాపేట జిల్లా,చింతలపాలెం మండలం, వజినేపల్లి గ్రామపరిధిలోని పులిచింతల జల విద్యుత్ కేంద్రంలో విద్యుత్ కార్మికులు బుధవారం నిరవ ధిక దీక్షకు దిగారు. తెలంగాణ విద్యుత్ ఆర్టిసన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్ష న్ కమిటీ పిలుపుతో ఆర్టిసన్,అన్-మా న్డ్,పీస్ రేట్ కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం తీవ్ర ఆందోళన చేపట్టారు. ఉద్యోగాల కన్వర్షన్, కనీస వేతనాల అమలు,ఉద్యోగ క్రమబద్ధీకరణ,సమాన పనికి సమాన వేతనం, ఇతర సమస్యల పరిష్కారం ,పిఆర్సి ప్రయోజనాలు ఔట్‌సోర్సింగ్ కార్మికు లకు గుర్తింపు వంటి డిమాండ్లు వెంటనే నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించక పోతే ఈ దీక్షను మరింత ఉద్ధృతం చేస్తామని కార్మికులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ సమ్మెపై ప్రభుత్వం చర్చలకు పిలుస్తుందో లేదో వేచి చూడాలి.

## పెద్దవూర తాసిల్దార్ గా కాశీం నాయక్ నియామకం

పెద్దవూర ఏప్రిల్ 8 (జనంసాక్షి)
పెద్దవూర తహసీల్దారుగా నూతనంగా నియమించబడిన బానోతు కాశీం నాయక్ డిప్యూటీ తహసిల్దార్ శ్రీదేవిని శాలువాతో సత్కరించి సన్మానించిన నాయకులు ఎమ్మార్పీఎస్ మండల నాయకులు వంగూరి ఈదయ్య తుంగతుర్తి ఐదవ వార్డ్ మెంబర్ నడ్డి నరేష్ గార్లపాటి హేమంత్ ఇస్రం నరేష్ కృష్ణ వంగూరి యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.





## సమితి సింగారం లో సంత నిర్వహణకు వినతి పత్రం

**మణుగూరు, ఏప్రిల్ 08 (జనంసాక్షి):**



సమితి సింగారం మేజర్ గ్రామ పంచాయతీలో సంత (అంగడి) ఏర్పాటు చేయడం వల్ల ఈ ప్రాంత ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని సర్పంచ్ కలబోయిన మాధవరావు అన్నారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సంత ఏర్పాటుకు తగిన సౌకర్యాలు కల్పించాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు సర్పంచ్ మాధవరావు, ఉప సర్పంచ్ సురేష్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మేజర్ గ్రామ పంచాయతీలో సరైన సంత (అంగడి) లేకపోవడం వల్ల ఇటు పూల సెంటర్ కు అటు సింగరేణి మార్కెట్ కు వెళ్లాల్సి వస్తోంది. ఈ ప్రాంతంలో ఉంటున్న ఉద్యోగులు, కార్మికులు, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.సమితి సింగారం గ్రామపంచాయతీ అశోక్ నగర్ డిగ్రీ కళాశాల పక్కన ఏర్పాటు చేయబోవు సంత గురించి వివరించి ఈ సంత కి సింగరేణి యాజమాన్యం ద్వారా మట్టి ఇతర సౌకర్యాలను కల్పించాలని కోరారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రజలందరికీ ఉపయోగపడే సంత ఏర్పాటు ను అభినందించడం తో పాటు సమితి సింగారం గ్రామపంచాయతీ అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలను అందిస్తానని హామీ ఇవ్వడంతో వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సమితి సింగారం గ్రామపంచాయతీ సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్ గణేష్ రెడ్డి, పాతూరి వెంకన్న, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.